ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 33.3, కనిష్ఠం 16.7
ఆదిలాబాద్
జిల్లా వార్తలు
5
శుక్రవారం 7 మార్చి 2025



'మహాసభను విజయవంతం చేయండి'

బోథ్, మార్చి6 (ఆంధ్రజ్యోతి): ఈనెల 9న జరగనున్న తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం ఎనిమిదవ మహాసభను పద్మశాలి విజయవంతం చేయాలని పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షుడు మెరుగు భోజన్న కోరారు. 9న హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సభ జరగనున్నన్నారు. ఈ సందర్భంగా సభకు సంబంధించిన వాల్‌పోస్టర్ సంఘం ఆధ్వర్యంలో విడుదల చేశారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలీ సంఘం నాయకులు అనిల్ మాసం, అధ్యక్షుడు గంగుల మల్లేష్, నరసయ్య, దయాకర్, నగేష్‌కొండ, స్వామి గుండు మల్లేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కవ్వాల్‌లో.. కలప దొంగలు!



● వాయిపేట సెక్షన్ గోపాల్‌పూర్ బీట్ పరిధిలో నరికి వేతకు గురైన టేకు చెట్లు

- తరలిపోతున్న కలప.. మోడువారుతున్న అడవులు
- చెక్‌పోస్టు అధికారులతో కలప స్మగ్లర్ల మిలాఖత్
- విధుల పట్ల నిర్లక్ష్యంపై ఓ డిప్యూటీ రేంజ్ అధికారి సస్పెన్షన్
- కలప అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయని ఉన్నతాధికారులు

కవ్వాల్ అభయారణ్యంలో కలప దొంగల గొడ్డలివేటుకు దట్టమైన అడవులు మైదాన ప్రాంతాలుగా మారుతున్నాయి. కలప స్మగ్లర్లతో కొందరు అధికారులు చేతులు కలుపడంతో కలప అక్రమ రవాణాకు అడ్డూ అదుపు లేకుండాపోతోంది. జిల్లాలో విస్తరించి ఉన్న దట్టమైన కవ్వాల్ అభయారణ్యాన్ని కాపాడేందుకు యేటా ఎన్నో కోట్ల నిధులను ఖర్చు చేస్తున్న వృథాగానే మారుతోంది. ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టలేడన్న చందంగా జిల్లా అటవీ శాఖ తీరు కన్పిస్తోంది. జిల్లాలో ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ, ఇచ్చోడ మండలాల్లో విస్తరించి ఉన్న కవ్వాల్ అభయారణ్యంలోని భారీ వృక్షాలు స్మగ్లర్ల ఆగడాలకు నేలకొరుగుతున్నాయి. 'దొరికితే దొంగ.. లేదంటే దొర' అన్న చందంగా కలప అక్రమ రవాణా సాగుతూనే ఉంది. అడపదడపగా కేసులు నమోదు చేస్తున్న అధికారులు ఈదందాకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయలేక పోతున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

● ఆదిలాబాద్, మార్చి6 (ఆంధ్రజ్యోతి)

కవ్వాల్ అడవుల చుట్టూ ఉట్నూర్ మండలం కొత్తగూడ, నార్నూర్ మండలం పూసిగూడ, సిరికొండ మండలం పొన్నా, ఇంద్రవెల్లి మండలం పిట్టబొంగారం, ఇచ్చోడ మండలం మన్నాపూర్, నేరడిగొండ మండలం వాంకిడి వద్ద అటవీశాఖ చెక్‌పోస్టులున్నాయి. అయినా ఆశించినస్థాయిలో కలప అక్రమరవాణాకు అడ్డుకట్ట పడడంలేదు. ఇటీవల అక్రమ రవాణాను అడ్డుకోవడంలో ఓ డిప్యూటీ రేంజ్ అధికారి నిర్లక్ష్యం వహించాడంటూ సస్పెన్షన్ వేటువేయడం అటవీశాఖలో చర్చనీయాంశంగా మారింది. గతంలోనూ సిరికొండ, సిరిచెల్మ, ఇచ్చోడ రేంజ్ పరిధిలో పలువురు అధికారులపై సస్పెన్షన్ వేటుపడింది. కానీ క్షేత్రస్థాయిలో జరుగుతున్న అధికారుల అవినీతి అక్రమాలను జిల్లా ఉన్నతాధికారులు పసిగట్ట లేకపోతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేయకపోవడమే సమస్యగా మారిందంటున్నారు.

● పలుచబడుతున్న అడవులు

కలప దొంగలు భారీవృక్షాలను అడ్డంగా నరికి వేయడంతో దట్టమైన అడవులు పూర్తిగా పలుచబడి పోతున్నాయి. విలువైన వృక్షా సంపద తరలిపోవడంతో దట్టమైన కవ్వాల్ అభయారణ్యం అడవులు మైదాన ప్రాంతంగా మారుతోంది. అధికారులు కలపను తరలిస్తున్న క్రమంలోనే అడపదడపగా దాడులు చేసి పట్టుకునే ప్రయత్నం చేస్తున్న క్షేత్ర స్థాయిలో అడవులు నరికి వేతకు గురికాకుండా చర్యలు చేపట్టినట్లు కనిపించడం లేదు. ఏళ్ల తరబడి కాపాడి పెంచిన భారీ వృక్షాలు స్మగ్లర్ల గొడ్డలి వేటుకు గంటల వ్యవధిలోనే నేలకొరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితులు మరికొన్నాళ్ల పాటు కొనసాగితే అడవులు పూర్తిగా అంతరించి పోయే ప్రమాదం ఉందంటున్నారు. అక్రమ కలప రవాణాను అడ్డుకోవడం కంటే అడవుల్లో వృక్షాలు నేలకొరగకుండా క్షేత్ర స్థాయిలో నిఘా సారించడమే ప్రధానమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులకు ముందు చూపు లేక పోవడంతో అడవులు మోడుభారీ పోతున్నాయి.

● నామమాత్రంగానే తనిఖీలు

చెక్‌పోస్టుల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు రాత్రి విధులకు ఎగనామం పెట్టి కిందిస్థాయి సిబ్బందితో సెటిల్‌మెంట్లు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. కేవలం బేస్‌క్యాంపు సిబ్బందితోనే వాహన తనిఖీలను నిర్వహించడం ఏమిటన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. అసలు అధికారులు తనిఖీలు చేపడితే కవ్వాల్ అభయారణ్యం పరిధి నుంచి వాహనాలు ఎలా బయటకు వస్తున్నాయో అధికారులకే తెలియాలి. ముందస్తు సమాచారంతోనే చెక్‌పోస్టు సిబ్బంది తనిఖీలు నిర్వహించకుండా వదిలేస్తున్నారన్న విమర్శలున్నాయి. అసలు రాత్రివేళల్లో కవ్వాల్ అభయరణ్యంలోకి వాహనాలకు అనుమతి ఉండదు. కానీ చెక్‌పోస్టులను దాటి వాహనాలు బయటకు వెళ్లడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తరుచూ కలపతో పట్టుబడుతున్న వాహనాలన్నీ అటవీశాఖ చెక్‌పోస్టులను దాటుతూ వస్తున్నాయి. దీన్నిబట్టి అధికారుల తనిఖీలు నామమాత్రమేనని అర్థమవుతోంది. కొందరు బీట్ అధికారులు ఉద్దేశ్యపూర్వకంగానే రాత్రిళ్లు చెక్‌పోస్టు విధులకు డుమ్మా కొడుతున్నట్లు తెలిసింది. ఇలాంటి అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు నిఘా సారించాలన్న డిమాండ్లు వస్తున్నాయి.

● వేటు వేస్తూ వదిలేస్తున్నారు..

క్షేత్రస్థాయిలో అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ కలప వాహనాలను పట్టుకుంటున్న లెక్కలను మాత్రం తారుమారు చేస్తూ ఎంతోకొంత జేబులో వేసుకుంటున్నారన్న విమర్శలు లేకపోలేదు. అవినీతికి అలవాటు పడిన కొందరు అధికారులు ఉన్నతాధికారులనే తప్పుతోవ పట్టిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల సిరిచెల్మ టైగర్‌జోన్ ఫారెస్టు డిప్యూటీ రేంజ్ అధికారిని సస్పెండ్ చేయడం చర్చనీయాంశంగా మారింది. గత ఆరుమాసాల క్రితం సిరికొండలో అక్రమంగా నిల్వఉంచిన టేకు కలప దుంగలను పట్టుకున్న వాటి వివరాలను దాచిపెట్టి తప్పుడు వివరాలను నమోదు చేయడంతో పాటు నిందితుల పై కేసులు నమోదు చేయకుండా వదిలేయడంతో ఓ అధికారిపై సస్పెన్షన్ వేటుపడింది. సస్పెన్షన్ వేటు వేస్తూ చేతులు దులుపుకుంటున్నారే తప్ప క్షేత్రస్థాయిలో జరుగుతున్న అసలు భాగోతాన్ని ఉన్నతాధికారులు పసిగట్టలేక పోతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. గుట్టుచప్పుడుకాకుండా స్మగ్లర్లతో అధికారులు చేతులు కలిపి కలప అక్రమ దందాకు తెరలేపుతున్నట్లు తెలుస్తోంది. ఇలా కొన్ని ఘటనలు మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. లోతుగా దర్యాప్తు జరిపితే మరికొంత మంది అవినీతి అధికారుల భాగోతం బయటపడే అవకాశం ఉందంటున్నారు.



అస్వస్థతకు గురైన విద్యార్థి

ప్రశాంతంగా ఇంటర్ రెండో సంవత్సరం తొలి పరీక్ష

● పరీక్షా కేంద్రంలో విద్యార్థికి అస్వస్థత

ఆదిలాబాద్‌రూరల్, మార్చి6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇంటర్ రెండో సంవత్సరం తొలి పరీక్ష ప్రశాంతంగా సాగింది. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్ష కొనసాగింది. పరీక్ష సమయం కంటే విద్యార్థులు గంట ముందే కేంద్రాలకు చేరుకున్నారు. సిబ్బంది, పోలీసులు బాలబాలికలను వేర్వేరుగా క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. తొలిపరీక్షకు 9వేల 114మంది విద్యార్థులకు గాను 8వేల 720మంది హాజరు కాగా, 394 మంది గైర్హాజరైనట్లు డీఐఈఓ జాదవ్ గణేష్ తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాలను ఆయన తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఇదిలా ఉంటే జిల్లాకేంద్రంలోని సాత్నాల బస్టాండ్ వద్ద ఉన్న బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో విద్యార్థి అస్వస్తతకు గురయ్యాడు. పరీక్షరాస్తున్న క్రమంలో విద్యార్థి బాపురావ్ బీపీ తగ్గి, అస్తమా కండ్లు తిమ్మిరెక్కి పడిపోవడాన్ని గమనించిన ఇన్విజిలేటర్ వెంటనే అక్కడ ఉన్న ఏఎన్ఎంతో ప్రథమ చికిత్స అందించి 108 ద్వారా రిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం విద్యార్థి పరిస్థితి బాగుందుని వైద్యులు చెబుతున్నారు.

నార్నూర్‌లో..

నార్నూర్: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా సాగింది. మాస్ కాపీ విషయంలో వచ్చిన వార్తపై స్పందించిన ఉట్నూర్ సబ్‌కలెక్టర్ యువరాజ్ మర్మట్ హుటాహుటిన నార్నూర్ కళాశాలను సందర్శించి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాస్తున్నట్లుగా ఆయన తెలిపారు. వారి వెంట ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

అప్పుల బాధతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య

బోథ్, మార్చి6 (ఆంధ్రజ్యోతి): బజార్‌హత్నూర్ మండలం జాతర్ల గ్రామానికి చెందిన సంతోష్ ఆటో డ్రైవర్ సంతోష్ (41) అప్పుల బాధ భరించలేక ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు ఎస్సై అప్పారావు తెలిపారు. తన వ్యక్తిగత అవసరాల కోసం సుమారు రూ.4లక్షలు అప్పులు చేసి వాటిని కట్టలేక మనస్థాపానికి గురై ఆత్మహత్య పాల్పడినట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

ఆదిలాబాద్ రూరల్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీరామ్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో రెయిన్‌బో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులు, బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలు, బేటీ బచావో బేటీ పడావో తదితర అంశాలపై గురువారం అవగాహన కల్పించారు. సంస్థ ప్రతినిధి రాము మాట్లాడుతూ బడీడు పిల్లలు చదువుకు దూరం కావొద్దని అన్నారు. బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న రెయిన్‌బో సంస్థ ప్రతినిధులు

విద్యార్థులకు ఐరన్, విటమిన్ సీ మాత్రల పంపిణీ

ఉట్నూర్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సాలెవాడ కె ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రవికుమార్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు ఐరన్, విటమిన్ సీ మాత్రలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఆహారం తీసుకోవాలని, అప్పుడే బాగా చదువుకోగలరని చెప్పారు. విద్యార్థుల్లో రక్తహీనతను అధిగమించడానికిఐరన్ మాత్రలు పనిచేస్తామని అన్నారు. అలాగే విటమిన్ సీ లోపం ఉన్న వారికి రక్తాన్ని వృద్ధి చేయడం కోసం మాత్రలు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది ఉన్నారు.



విద్యార్థులకు మాత్ర వేస్తున్న ఉపాధ్యాయుడు



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ

జాబ్‌కార్డు ఉన్న కూలీలందరికీ ఉపాధి కల్పించండి

● డీఆర్‌డీఏ పీడీ రవీందర్ రాథోడ్

తలమడుగు, మార్చి6 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ఉపాధి పథకం కింద జాబ్ కార్డు ఉన్న కూలీలందరికీ వేసవి కాలంలో ఉపాధి పనులు కల్పించాలని డీఆర్‌డీఏ పీడీ రవీందర్‌రాథోడ్ కోరారు. గురువారం మండలంలోని కుచ్లాపూర్ సుంకిడి తదితర గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ వేసవి కాలంలో ఉపాధి జాబ్ కార్డు ఉన్న కూలీందరికీ పనులు కల్పించే బాధ్యత సిబ్బందిపై ఉందని అన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పనుల్లో ఇలాంటి అవినీతి అక్రమాలు చోటుచేసుకోకుండా కూలీలే పరిరక్షించాలన్నారు. అదేవిధంగా పనులకు వస్తున్న కూలీల వివరాలు ప్రతీరోజు రెండు సార్లు ఫోటో గ్యాస్తుండారా ఆన్‌లైన్‌లో పంపించాలని సూచించారు. అదే విధంగా నర్సరీలో మొక్కల పెంపకాన్ని వేగవంతం చేయాలన్నారు. ఉపాధి హామీలో 52 రకాల పనులు ఉన్నాయని కూలీలకు వారి ఇష్ట ప్రకారం పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం ఉపాధి పథకం కింద చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందులో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఏపీఓ మేఘమాల, ఈసీ ప్రవీణ్‌కుమార్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

● ఢిల్లీకి ఉత్తరాలు పంపి ముక్రా(కె) మహిళల నిరసన

ఇచ్చోడ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఇచ్చోడ మండలం ముక్రా (కె) గ్రామంలోని మహిళలు ఢిల్లీకి ఉత్తరాలు రాసి నిరసన తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఇంటి ముందు ధర్నా చేస్తామని పేర్కొంటూ పోస్ట్ కార్డులను గురువారం పోస్టు చేశారు. మహాలక్ష్మి పథకంలో 18 ఏళ్లు నిండిన ప్రతీ మహిళలకు రూ. 2500, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, డిగ్రీ పూర్తిచేసిన ఆడపిల్లలకు స్కూటీలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ మహిళలు గాడ్గె మీనాక్షి, రేణుకబాయి, ఇందుబాయి, తదితరులు పాల్గొన్నారు.



ఫైజట్పఫైజ





ట్రాలీ కింద పడిపోయిన జల్పెట్ వినోద్, పక్కన వినోద్ ఫైల్‌ఫొటో

ట్రాక్టర్ బోల్తా.. యువకుడి మృతి

ఇంద్రవెల్లి, మార్చి6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓల్‌మద్రి గ్రామ సమీపంలో ట్రాక్టర్ బోల్తాపడి ఓ యువకుడు మృతిచెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై దుబ్బాక సునీల్ తెలిపిన వివరాల ప్రకారం.. భీంనగర్‌కాలనీకి చెందిన జల్పెట్ వినోద్ (30) రోజు లాగే ట్రాక్టర్ పనిలో భాగంగా అటవీ శాఖకు సంబంధించిన మొక్కలను దస్నాపూర్ గ్రామానికి చేరవేసేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ఓల్‌మద్రి గ్రామ సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడింది. ట్రాక్టర్‌పై ఉన్న జల్పెట్ వినోద్‌పై ట్రాక్టర్ ట్రాలీ పడటంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. ట్రాక్టర్ నడుపుతున్న యువకుడు జల్పెట్ పూలాజీ ట్రాక్టర్ పైనుంచి దూకేయడంతో ఆయన క్షేమంగా బయటపడ్డాడు. స్థానికులు సమాచారం అందించగా జేసీబీ సహాయంతో ట్రాక్టర్‌ని తొలిగించి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి భార్య జల్పెట్ లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై దుబ్బాక సునీల్ తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నాడు. ఈ ఘటనతో భీంనగర్ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఖప్పర్‌దేవిలో విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

తలమడుగు, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖప్పర్‌దేవి విద్యుత్ ఘాతంతో ఎద్దుమృతి చెందిందని రైతు కోరంగే జంగు తెలిపారు. వివరాల ప్రకారం.. మండలంలోని కప్పర్‌దేవి గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజన రైతు కోరంగే జంగు వ్యవసాయ పొలంలో ఎద్దులు మేత మేస్తుండగా పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫారం వద్ద వెళ్లగా ప్రమాదశాత్తు విద్యుదాఘాతం తగలి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందిందని బాధిత రైతు జంగు తెలిపాడు. మృతిచెందిన ఎద్దు విలువ దాదాపు రూ.50వేల వరకు ఉంటుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదివాసీ గిరిజన రైతు జంగు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.



పొలం వద్ద కరెంట్ షాక్ తగిలి మృతిచెందిన ఎద్దు

31లోపు ఎల్‌ఆర్‌ఎస్ రుసుము చెల్లించాలి

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ రూరల్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఎల్‌ఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న వారు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం నిర్ణయించిన రుసుము మార్చి 31లోపు చెల్లించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజార్షిషా అన్నారు. రుసుము చెల్లింపులు, ఇతర అంశాలపై గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎల్‌టీటీపీఎస్ ఇంజనీర్స్, రియల్ ఎస్టేట్ డెవలపర్స్ దస్తావేజు లేఖరులతో సమావేశం నిర్వహించారు. ఎల్‌ఆర్‌ఎస్ క్రమబద్ధీకరణ, అందులోని సమస్యలు ఇబ్బందులను పలువురు కలెక్టర్‌కు వివరించారు. వాటి పరిష్కార మార్గాలను కలెక్టర్ వారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ అక్రమ లే అవుట్ల, ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం ఎస్‌ఆర్‌పీసీ తీసుకువచ్చిందన్నారు. 20 ఆగస్టు 2020 వరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఫీజును నిర్ణయించి మేసేజ్ రూపంలో పంపించడం జరిగిందన్నారు. మార్చి 31 లోపు చెల్లిస్తే రాయితీ కూడా ఉంటుందన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షి షా

లే అవుట్‌లో కనీసం 10 శాతం రిజిస్ట్రేషన్ చేసి ఉన్న కూడా ఎస్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పట్టణ పరిధిలో 4 వేలు, గ్రామీణ ప్రాంతంలో 3 వేల వరకు దరఖాస్తులు వచ్చాయన్నారు. పట్టణ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్, గ్రామీణ ప్రాంతానికి అదనపు కలెక్టర్ వెరిఫికేషన్ చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దరఖాస్తు దారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ఆర్డీఓ వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సివిఎస్ రాజు, డీపీఆర్‌ఓ తిరుమల, అధికారులు పాల్గొన్నారు.



ఉట్నూర్‌లో టపాకాయలు పేల్చుతున్న బీజేపీ నాయకులు

బీజేపీ అభ్యర్థుల గెలుపు సంబరాలు

నార్నూర్, మార్చి6 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో బీజేపీ రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలుచుకోవడంతో గురువారం నార్నూర్ మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలు స్థానిక గాంధీచౌక్ దగ్గర టపాసలు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బిక్కు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా రూ.కోట్లు ఖర్చు చేసి కూడా 40ఓట్లు సాధించ లేదన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో తమ ప్రభుత్వమే ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఇంకా భారీ మెజార్టీతో బీజేపీ పార్టీ గెలుపు ఖాయమని అన్నారు. డబ్బులు పంచితే ఓట్లు రావని, జనం కోసం పనిచేసే నాయకత్వం కావాలని పేర్కొన్నారు. బీజేపీ ఉత్తర తెలంగాణ అంతా బీజేపీ హవానే ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు రెడ్డి నాయక్, తొడసం బండు, ప్రకాష్ చాలుర్కర్ పాల్గొన్నారు.

తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే..

ఉట్నూర్: రాష్ట్రంలో రాబోయేది డబుల్ ఇంజన్ సర్కారేనని బీజేపీ రాష్ట్ర నాయకులు గుగులావత్ శ్రీరామ్‌నాయక్, బానోత్‌జగన్ నాయక్‌లు అన్నారు. గురుఆరం ఉట్నూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రితేష్ ఆదేశాల మేరకు జిల్లా కార్యదర్శి కొండేరిరమేష్ ఆధ్వర్యంలో టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచుకుంటు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది ది పాలనలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దావులేబాలాజి, నాయకులు సల్గారేరవీందర్, దేవదాస్,తొగిటినాగభూషణం, శ్రీకాం త్, కందుకూరి రమేష్, కాల్వరవి, బింగి వెంకటేష్, తదితరులు ఉన్నారు.

జైనథ్‌లో బీజేపీ నాయకుల సంబరాలు

జైనథ్: కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి గెలుపొందడంపై గురువారం మండలకేంద్రంలో బీజేపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జైనాథ్ మండల అధ్యక్షుడు లోకకరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుక రావడానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దళిత మోర్చా ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు అస్తక్‌సుభాష్, అసెంబ్లి కన్వీనర్ బోయర్‌విజయ్, జిల్లా కార్యదర్శి సామరమేష్‌రెడ్డి, మండల పాధ్యక్షులు ప్రతాప్‌యాదవ్, ఎస్‌సీ సేల్ మండల అధ్యక్షులు జి.సత్యనారాయణ, కిసాన్ సెల్ జైనథ్ మండల అధ్యక్షుడు ఏనుగురాకేష్‌రెడ్డి పాల్గొన్నారు.

నేరడిగొండ: టీచర్స్, పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన శుభ సందర్భంగా బీజేపీ మండల నాయకుల ఆధ్వర్యంలో గురువారం నేరడిగొండ మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి విగ్రహం వద్ద టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు.

ఇంద్రవెల్లిలో సంబరాలు

ఇంద్రవెల్లి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఇంద్రవెల్లిలో గురువారం బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలుపొందడంతో టపాకులు పేల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.

పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

● ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా



మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్‌రూరల్, మార్చి6 (ఆంధ్రజ్యోతి): పదోతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీతో కలిసి సమావేశం నిర్వహించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు ఉదయం9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 వరకు పరీక్షలు ఉంటాయన్నారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 52 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, మొత్తం 10,106 మంది పరీక్షలు రాయనున్నట్లు వెల్లడించారు.

● జిల్లాలో పరీక్షా కేంద్రాలను గుర్తించి రిపోర్ట్ సమర్పించాలి

మే 4వ తేదీన జరిగే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) యూజీ పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో పరీక్షా కేంద్రాలను గుర్తించి రిపోర్ట్ సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మే 4న జరగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్ యూజీ - 2025 పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ రాజర్షిషా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ అర్హత పరీక్ష కోసం పరీక్ష కేంద్రాలను జిల్లాలోని కేంద్రీయ విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, రైల్వే స్కూల్స్, ఆర్మీ స్కూల్స్, ఇంజనీరింగ్ కళాశాలలు, సీబీఎస్‌ఈ విద్యాలయాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి అందులో ఉన్నటువంటి మౌలిక వసతులు అలాగే చేపట్టాల్సిన చర్యలపై తక్షణమే నివేదిక అందించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, ఆర్‌డీఓ వినోద్ కుమార్, డీఈఓ డీఐఈఓ, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ గౌస్ ఆలం గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీపై సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలోని రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించాలని,ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. స్ట్రైప్స్, సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్‌లు, స్పీడ్ లేజర్ గన్ ఏర్పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి వివిధ రకాల చర్యలను చేపడుతూ ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలైన హాట్‌స్పాట్‌ను గుర్తించి ఆ ప్రదేశాల్లో బోర్డులు ఏర్పాటు, సాయంత్రం సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు.

గంజాయిని కలిసికట్టుగా అరికడదాం..

గంజాయిని కలిసికట్టుగా అరికడదామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో మాదక ద్రవ్యాల నిర్మూలనకై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలన, గంజాయి నిర్మూలన ఆదిలాబాద్ జిల్లాలో సమిష్టిగా కృషి చేయడం వల్ల నిర్మూలించవచ్చని తెలిపారు. ప్రతీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటుచేసి, పోలీసు, తల్లిదండ్రులు విద్యార్థులు, అధ్యాపకులు కమిటీలో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ప్రతీవారం గంజాయి వల్ల మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్య పర్చాలని సూచించారు. ఎవరైనా గంజాయి లేదా మాదక ద్రవ్యాలతో వ్యసనాలకు అలవాటు పడి బానిసైనట్లయితే వారికి స్థానిక డి అడిక్షన్ సెంటర్లలో చేర్పించి బాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్పీ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్, శిక్షణ ఐఏఎస్ అహ్జన్ పోలీసు, మెడికల్, కళాశాల అధ్యాపకులు, ట్రాన్స్‌పోర్ట్, ఎక్సైజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న ఎంపీ

శబరిమాతకు ఎంపీ ప్రత్యేక పూజలు

బోథ్, మార్చి6 (ఆంధ్రజ్యోతి): బజార్‌హత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠాపించిన శబరిమాత విగ్రహానికి గురువారం ఎంపీ జి.నగేష్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శబరిమాత గొప్ప రామభక్తురాలని అన్నారు. ఆయన వెంట అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదవ్‌బలిరామ్‌తో పాటు పలువురు ఉన్నారు.

కాంగ్రెస్ నేతపై పోలీసులకు ఫిర్యాదు

ఆదిలాబాద్‌రూరల్, మార్చి6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులపై తప్పుడు ఫిర్యాదులతో వేధింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన సామ రూపేష్ రెడ్డిపై తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం టీఎన్‌జీఓల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంద అశోక్, నవీన్ కుమార్‌తోపాటు వివిధ శాఖలకు చెందిన సుమారు 50మంది ప్రభుత్వ ఉద్యోగులు ఆదిలాబాద్ వన్ టౌన్ లో లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ ఎంఎల్‌సీ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించినట్లు తనపై తప్పుడు ఫిర్యాదు చేసిన రూపేష్ రెడ్డి సదరు విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేసి తన పరువుకు భంగం కలిగించారని పేర్కొన్నారు. జిల్లా కేంద్రం సమీపంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు సంబంధించి ఎంపీ, ఎంఎల్‌ఏలు ప్రకటించిన వార్తను తాను వాట్సాప్‌లో పోస్ట్ చేశానని, ఇది ఎంఎల్‌సీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఈనెల 5న జరిగిన విషయమన్నారు. తాజా ఘటన కాంగ్రెస్ పెద్దల దృష్టికి సైతం తీసుకెళ్లామని తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు సంద అశోక్, కార్యదర్శి ఎ.నవీన్ కుమార్, గజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.శివ కుమార్, నరేష్, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు సద్దర్, క్లాస్ ఐవీ బాధ్యులు ఆశన్న, నర్సింలు ఉన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

● భార్య పరిస్థితి విషమం



ఈదపు పోశెట్టి (ఫైల్)



ఇందిరా (ఫైల్)

నేరడిగొండ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో ఓ రైతు భార్యతో కలిసి ఆత్మహత్యకు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనలో రైతు మృతిచెందగా.. అతడి భార్య పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈదపు పోశెట్టి (60)కి రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. దీంతోపాటు 12 ఎకరాలు కౌలుకు తీసుకొని పంట సాగు చేశాడు. పంట దిగుబడి రాక పెట్టుబడి సైతం రాలేదు. పంట కోసం చేసిన అప్పులు, ఇద్దరు బిడ్డల పెళ్లిల కోసం సుమారు రూ. 25 లక్షల అప్పు కాగా వాటిని ఎలా తీర్చాలో తెలియక గత కొన్నిరోజుల నుంచి మానసికంగా కుంగిపోయాడు. బుధవారం రాత్రి తన ఇంట్లో భార్య ఇందిరాతో పురుగుల మందు తాగాడు. ఇద్దరూ అపస్మారక స్థితికి చేరుకోవడంతో గమనించిన స్థానికులు ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఈదపు పోశెట్టి మృతిచెందగా.. ఇందిరా పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

గుండె సంబంధిత వ్యాధితో చిన్నారి మృతి



మనీషా (ఫైల్)

ఆదిలాబాద్ రూరల్, మార్చి6 (ఆంధ్రజ్యోతి): గుండె సంబంధిత వ్యాధితో ఓ మూడేళ్ల చిన్నారి మృతి చెందిన ఘటన ఆదిలాబాద్ రూరల్ మండలం లోకారి గ్రామంలో చోటుచేసుకుంది. లోకారి గ్రామానికి చెందిన తుకారెడ్డి మహేష్, లావణ్య దుంపతుల కూతురు మనీషా(3)కు రెండేళ్ల క్రితం గుండె సంబంధిత ఆపరేషన్ జరిగింది. ఈ క్రమంలో ఇటీవల అనారోగ్యానికి గురవ్వగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందింది.

గర్భిణులకు స్కానింగ్ సేవలు అందించేందుకు చర్యలు

ఆదిలాబాద్‌రూరల్, మార్చి6 (ఆంధ్రజ్యోతి): గర్భిణీలకు స్కానింగ్ సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా వైద్యాధికారులు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై ఆంధ్రజ్యోతిలో 'ప్రభుత్వ ఆస్పత్రుల్లో అరకొర సేవలు' అనే శీర్షికన గురు వారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఇచ్చోడ, ఇంద్రవెల్లి, జైనథ్ కేంద్రాల్లో స్కానింగ్ యంత్రాలు పని చేయకపోవడంతో వాటిని టెక్నీషియన్స్‌కు చూపించామని పేర్కొన్నారు. కొన్ని విడి భాగాలు లేకపోవడంతో స్కానింగ్ యంత్రాలు పనిచేయడం లేదని చెప్పారు. రిమ్స్‌లో ఒకే రేడియాలజిస్టు ఉండడంతో ఉట్నూర్‌లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ విక్రమ్, రేడియాలజిస్ట్‌ను డిప్యూటేషన్‌పై స్కానింగ్ సేవలు అందించేందుకు పంపుతున్నట్లు తెలిపారు.

'ఆర్టీసీ స్థలాన్ని వదిలి ప్రహరీ నిర్మిస్తే ఊరుకోం'

బోథ్, మార్చి6 (ఆంధ్రజ్యోతి): బోథ్ బస్టాండ్ వద్ద ఆర్టీసీ స్థలాన్ని వదిలి ప్రహరీ నిర్మిస్తే ఊరుకోబోమని మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మాజీ చైర్మన్ రాజు యాదవ్ అన్నారు. ఆ స్థలం మొత్తాన్ని ఆక్రమించి ప్రహరీ కట్టాలన్నారు. అయితే ఇటీవల ప్రహరీ నిర్మాణానికి వచ్చిన అధికారులు వారివెంట తీసుకువచ్చిన మ్యాప్ ప్రకారం నిర్మిస్తామని పేర్కొనడం సరైనది కాదన్నారు. గతంలో బస్టాండ్ చుట్టూ బస్సు తిరిగేలా స్థలం ఉందని, ఆ స్థలాన్ని కొంతమంది ప్రై వేట్ వ్యక్తులు కబ్జా చేసే ఆస్కారం ఉందన్నారు. బస్టండ్ స్థలం పరిశీలించే ందుకు గతంలో ఉన్న పాత మ్యాప్‌ను ఒకసారి ఆర్టీసీ అధికారులు పరిశీలించాలన్నారు. విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉన్నారు.



మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రితీష్ రాథోడ్



భైంసాలో విజయోత్సవ సంబరాలు



ఖానాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ శ్రేణులు

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు ప్రజా విజయం

● జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్
● ప్రధాని మోదీ పాలనపై విశ్వాసం
● ఎమ్మెల్యే నివాసంలో సంబురాలు

నిర్మల్ కల్చరల్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు కొమురయ్య, అంజిరెడ్డి గెలుపు ప్రజా విజయమని నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రితీష్ రాథోడ్ అన్నారు. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్, నిజామాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఎమ్మెల్సీలు ఘన విజయం సందర్భంగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నివాసంలో శ్రేణులతో కలిసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి ఈ గెలుపు తొలి అడుగని అన్నారు. అప్పుల తెలంగాణను బంగారు తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దే సత్తా బీజేపీకి మాత్రమే ఉందన్నారు. ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ పాలనపై విశ్వాసం ప్రకటించారన్నారు. వారి విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామన్నారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మార్గదర్శనంలో శ్రేణులు ఎమ్మెల్సీల విజయం కోసం కృషి చేశారన్నారు. బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించినందుకు పట్టభద్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడే వరకు విశ్రమించవద్దని పిలుపునిచ్చారు. నాయకులు తక్కల రమణారెడ్డి, సుంకరి సాయి, పద్మాకర్, నవీన్, నరేందర్, నారాయణ గౌడ్, మార గంగారెడ్డి, రాజేష్, విజయ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

భైంసాలో హోరెత్తిన బీజేపీ విజయోత్సవ సంబరాలు

భైంసా/కుభీర్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ కేంద్రమైన భైంసాలో బీజేపీ పార్టీ ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి విజయం సాధించడం పురస్కరించుకొని బీజేపీ శ్రేణులు చేపట్టిన విజయోత్సవ సంబరాలు హోరెత్తాయి. గురువారం మధ్యాహ్నం పార్టీ భైంసా పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్, ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీలు బండారు దిలీప్, కాసరొల్ల ప్రవీణ్, పురస్తు గోపాల్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు స్థానిక బస్టాండ్ ఎదుట సంబురాలు చేసుకున్నారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు విజయబేరి మోగించిన సందర్భంలో బస్టాండ్ ఎదుట టపాసులు కాల్చారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం పార్టీ ప్రతినిధులు ప్రధాన మోదీ, ముధోల్ ఎమ్మెల్యే రామరావుపాటిల్‌కు అనుకూలంగా పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ప్రధాన రోడ్డు మార్గంలో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపొందడం రానున్న రోజుల్లో బీజేపీ గెలుపుకు నాంది పలికాయని పేర్కొన్నారు.

విజయస్ఫూర్తితో స్థానిక సంస్థల్లో విజయం సాధిస్తాం

ఖానాపూర్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్సీ ఎన్నికల స్ఫూర్తితో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల వెలువడిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫలితాల్లో బీజేపీ అభ్యర్థులు ఘన విజయం సాధించిన నేపథ్యంలో గురువారం ఆ పార్టీ శ్రేణులు ఖానాపూర్‌లో సంబరాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఖానాపూర్‌లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక తెలంగాణ చౌక్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్, మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్, పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్, మహిళా మోర్చా నాయకురాలు బొప్పారపు సత్యవతి, సీనియర్ నాయకులు తోకల బుచ్చన్న యాదవ్, దాదే మల్లయ్య, నల్ల రవీందర్ రెడ్డి, పి. అనిల్‌రావు, గడ్డం రవీందర్, చిలుకూరి తిరుమల గిరి, నాయిని సంతోష్, పి.గోపాల్ రెడ్డి, కంతి లింబాద్రి, ఇనుముల స్వామి, పిట్టల భూమన్న తదితరులున్నారు.

కుంటాలలో..



కుంటాల, మార్చి, 6 : (ఆంధ్రజ్యోతి) : టీచర్స్ పట్టభద్రుల ఎమ్మెల్సీలో బీజేపీ అభ్యర్థులు కొమురయ్య, అంజిరెడ్డిలు గెలుపొందడంతో గురువారం కుంటాల మండలంలో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన ముధోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్‌తో పాటు ప్రతి బూత్ కార్యకర్తలకు, బీజేపీ నాయకులకు, ఎమ్మెల్సీ ఇంచార్జీలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచుకొని టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశోక్ కుమార్, ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీ సూర్యవంశీ సాయి, సిందే దత్తు పటేల్, జక్కుల గజేందర్, ప్రభాకర్, సత్తయ్య, కళ్యాణి గజేందర్, గణేష్, శివ, రవి, రమణ రావు, గజ్జారాం, సాయినాథ్ పటేల్, గోవింద్, బీజేపీ కార్యకర్తలు ఉన్నారు.

తానూర్‌లో..



తానూర్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించిన సందర్భంగా గురువారం మండల కేంద్రం తానూర్‌లో బీజేపీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. గెలుపునకు సహకరించిన పట్టబద్రులకు, ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు లక్ష్మణ్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గోప కైలాస్, మాజీ అధ్యక్షులు చిన్నారెడ్డి, సీనియర్ నాయకులు శివాజీ పటేల్, దేవదాస్‌పటేల్, శికరప్ప, మాధవ్, రమేష్‌పటేల్, పోశెట్టి, కృష్ణ, ప్రశాంత్, గణేష్, మండల నాయకులు, కార్యకర్తలున్నారు

లక్ష్మణచాందలో టపాకాయలు కాల్చి కార్యకర్తల సంబురాలు



లక్ష్మణచాంద, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించినందున మండల బీజేపీ పార్టీ నాయకులు గురువారం సంబరాలు చేసుకున్నారు. టపాకాయలు పేల్చి తమ ఆనందం వెలిబుచ్చారు. విజయం సాధించిన ఎమ్మెల్సీలు మల్కా కొమురయ్య, అంజి రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంత ప్రచారం చేసినా బీజేపీ గెలిచింది : రావుల రాంనాథ్

సోన్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : అధికార పార్టీకి చెందిన ముఖ్యమంత్రితో సహా మంత్రులంతా ప్రచారం చేసిన ప్రజలు తమ పార్టీనే గెలిపించారని బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ అన్నారు. గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సందర్భంగా సోన్‌లో టపాకాయలు పేల్చి, మిఠాయి పంచారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, మాజీ ఎంపీపీ హరీష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు డాక్టర్ నరేష్, నాయకులు మేకల అశోక్, మామిడాల సంతోష్, రాజేశ్వర్, సొన్నపేట గంగారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సాయినాథ్, పెసరి గణేష్, మనోహర్, నారాయణ, అమృత్, పోశెట్టి, రమణ, సత్యం, గంగాధర్, తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందడంతో మండలంలో బీజేపీ శ్రేణులు గురువారం సంబురాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచాలు కాల్చి విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొడిమెల లక్ష్మణ్, నాయకులు మల్లేష్, వెంకట రమణ, హన్మ గౌడ్, సత్యం గౌడ్, రాజా గౌడ్, గంగాధర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



విజయ నినాదాలు చేస్తున్న బీజేపీ నాయకుల

అక్రమ నిర్మాణాన్ని తొలగించాలి

● జీపీలో సిబ్బంది లేక పోవడంతో

గోడకు వినతిపత్రం అతికించిన గ్రామస్థులు

కుభీర్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు ముందర మురికి కాల్వను అక్రమించుకొని అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ గురువారం గ్రామస్థులు గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించేందుకు వెళ్లారు. కాగా సమయం ఉదయం 10గంటలు దాటినా సిబ్బంది లేక పోవడంతో గంటసేపు కార్యాలయంలో బైటాయించారు. అయిన ఏ ఒక్కరు రాకపోగా గ్రామపంచాయతీ కార్యాలయ గోడకు అతికించి వెళ్లారు. ఈ విషయమై అధికారులకు గత వారం నుంచి చెప్తున్నప్పటికి పట్టించుకోక పోవడం కారణం అక్రమంగా నిర్మాణాన్ని చేపట్టారని అన్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోక పోవడానికి కారణమేంటి అని ప్రశ్నించారు. ఇప్పటికయిన నిర్మాణాన్ని తొలగించి రోడ్డు పై మురికి నీరు ప్రవహించకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కందూర్ సంతోష్, కాలనీ వాసులు మహేష్, పోగుల పోతన్న, లింగన్న, దత్తాత్రి, పోతాజీ, అంజు తదితరులున్నారు.

కేజీబీవీలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

దస్తురాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లా యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాలశక్తి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు ఎల్‌డీఎం రామ్‌గోపాల్ ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక అక్షరాస్యత, సైబర్ సెక్యూరిటీ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాటిపై క్విజ్ పోటీలను నిర్వహించారు. ఇందులో మొత్తం ఐదు జట్లు పాల్గొనగా విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌గోపాల్ మాట్లాడుతూ... విద్యార్థి దశ నుండే పిల్లల్లో ఆర్థిక అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే తల్లిదండ్రులకు డబ్బు పొదుపు, పెట్టుబడి, రిస్క్, దుబారా ఖర్చులు చేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సీఎఫ్ఎల్ వాలంటీర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

తానూర్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : తానూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని పరీక్షల డీవో గంగాధర్ తెలిపారు. ఎలాంటి మాల్ ప్రాక్టీసింగ్ జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరీక్ష కేంద్రంలోని ప్రవేశించే విద్యార్థులకు ముందుగానే తనిఖీలు చేస్తున్నామన్నారు. గురువారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తెలుగు, హిందీ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. మొత్తం 88 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 8 మంది గైర్హాజరయి, 80 మంది హాజరైనట్లు తెలిపారు. పరీక్షల పర్యావేక్షులుగా ప్రిన్సిపాల్ ఫణిరాజశేఖర్ ఉన్నారు.

ఖానాపూర్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పరీక్షల్లో భాగంగా 11 మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రంలో 272 మంది విద్యార్థులకు గాను 268 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఏఆర్ఎస్ జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రంలో 272 మంది విద్యార్థులకు గాను 265 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద ఎస్సై రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లను చేశారు.

బ్లూ కోర్ట్, పెట్రోకార్

బాధ్యతలను స్వీకరించిన మహిళా పోలీసులు

ముథోల్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన ముథోల్ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఉదయం మహిళా పోలీసులు బ్లూ కోర్ట్, పెట్రోకార్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ముథోల్ సీఐ మల్లేష్, ఎస్సై సంజీవ్‌లు మహిళా పోలీసు సిబ్బందికి స్వాగతం పలికి అభినందించారు. భైంసా, బాసర రహదారిపై సాయంత్రం వాహనాలను తనిఖీ చేశారు.

మహిళా పోలీసులకు బ్లూకోర్ట్ డ్యూటీలు



విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులు



బ్లూకోల్ట్ పెట్రోకార్ విధులకు వెళుతున్న కుంటాల మహిళా పోలీసు సిబ్బంది



డయల్ 100 కు వచ్చిన ఫోన్‌కాల్‌ను మాట్లాడుతున్న మహిళా కానిస్టేబుళ్లు



బ్లూ కోర్ట్ విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులు



పెట్రోకార్ బాధ్యతలను నిర్వహిస్తున్న పల్లవి, శ్రీలత



కుంటాల, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు అన్నింటా సముచిత న్యాయం ఉండాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం నుంచి మండల కేంద్రం కుంటాల పోలీస్ స్టేషన్‌లో గల మహిళా పోలీసులకు బ్లూకోర్ట్ పెట్రోకార్ డ్యూటీ లను అప్పగించారు. ఇందులో భాగంగా గురు వారం కుంటాల పోలీస్ స్టేషన్‌లో గల మహిళ పోలీసు సిబ్బంది సవితతో పాటు మరొకరు పెట్రో కార్‌లో విధులు బ్లూకోల్ట్ డ్యూటీలో భాగంగా భైంసా - నిర్మల్ రహదారిపై వాహనాల తనిఖీని ర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపకూడదని, ద్విచక్రవాహన చోదకులు హెల్మె ట్ తప్పకుండా ధరించాలని సూచించారు.

భైంసా రూరల్: మండలంలోని మాటేగాం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై మహిళా పోలీసులు స్వప్న, రజిత పురుషులతో సమానంగా బ్లూ కోర్ట్ విధులు నిర్వహించి, మహిళలకు ఆదర్శంగా నిలుస్తామన్నారు. బ్లూకోర్ట్, పెట్రోలింగ్, శాంతి భద్రతల పరిరక్షణలో మహిళా పోలీసులు భాగస్వామ్యం చాలా ముఖ్యమని సీఐ నైలు అన్నారు. ఎస్పీ జానకి షర్మిల మాకు ఇటు వంటి అవ కాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

నర్సాపూర్(జి): విధి నిర్వహణలో భాగంగా పురుషులతో సమానంగా మేమేం తక్కువ కాదంటూ బ్లూ కోర్ట్, పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తూ మహిళలకు ఆదర్శంగా నర్సాపూర్(జి) మహిళా కానిస్టేబుళ్లు షహనాబాను, వినీతలు నిలిచారు.


లక్ష్మణచాంద: లక్ష్మణచాందలో కార్యాలయ విధులు నిర్వహిస్తున్న పల్లవి, శ్రీలత అనే మహిళా పోలీసులకు గురువారం పెట్రో కార్ బాధ్యతలు అప్పగించారు. మరొక మహిళా కానిస్టేబుల్ నిషితను కస్తూర్బా పాఠశాల దత్తత విధులను అప్ప గించారు. ఇక నుంచి పురుషులతో సమానంగా పెట్రోకార్ బాధ్యతలను మహిళలు కూడా నిర్వహించనున్నారు.

కుంటాల: మహిళలకు అన్నింటా సముచిత న్యాయం ఉండాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం నుంచి మండల కేంద్రం కుంటాల పోలీస్ స్టేషన్‌లో గల మహిళా పోలీసులకు బ్లూ కోల్ట్ పెట్రోకార్ డ్యూటీలను అప్పగించారు. ఇందులో భాగంగా గురువారం కుంటాల పోలీస్‌స్టేషన్‌లో గల మహిళ పోలీసు సిబ్బంది సవితతో పాటు మరొకరు పెట్రోకార్‌లో విధులు బ్లూ కోల్ట్ డ్యూటీలో భాగంగా భైంసా - నిర్మల్ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు.

ఖానాపూర్: నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో జిల్లాలో ప్రత్యేకంగా చేపట్టిన పోలీసు అక్క కార్యక్రమాన్ని ఖానాపూర్‌లో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇకపై బ్లూ కోర్ట్, 100 డయల్‌లో సైతం ఉమెన్ పీసీ సేలు ఉపయోగించనున్నట్లు ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు.

పెట్రోకార్ విధుల్లో మహిళా పోలీసులు

నిర్మల్ రూరల్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రూరల్ పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీసులు పెట్రోకార్ విధులు నిర్వర్తిస్తున్నట్లు ఎస్సై లింబాద్రి తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్పీ ఆదేశాల మేరకు విధి నిర్వహణలో భాగంగా పురుషులతో సమానంగా మేమేం తక్కువ కాదంటూ పెట్రో కార్, పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తూ మహిళా కాని స్టేబుళ్లు రజిత, లక్ష్మీ మ హిళకు ఆదర్శంగా నిలుస్తున్నారని, శాంతి భద్రతల పరిరక్షణలో మహిళా పోలీసుల భాగస్వామ్యం చాలా ముఖ్యమని ఎస్సై లింబాద్రి అన్నారు.



సాయిబాబా ఆలయం వద్ద పెట్రోకార్ విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులు

మహిళా పోలీసులకు సముచిత స్థానం

● మామడ ఎస్సై సందీప్

మామడ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మహిళలకు సముచిత స్థానం కల్పించాలని ఉద్దేశంతో నిర్మల్ పోలీసు మీ పోలీసు అని మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మామడ మండల కేంద్రం లో పోలీసు కార్యాలయంలో మహిళలకు ప్రత్యేక కార్యక్రమం నిర్వ హించామని మామడ ఎస్సై సందీప్ తెలిపారు. గురువారం నుంచి మహిళా పోలీసు అధికారులకు, డబ్ల్యూపీసీలకు వారంలో ఒకరోజు పురుషులతో సమానంగా కలిసి పెట్రోకార్‌లో గస్తీ, ఎమర్జెన్సీ రెస్పాన్స్ బాధ్యతలు అప్పగించారు. మహిళలు కూడా అన్ని రంగాల్లో ముందుంటారని నిరూపించడానికి జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల ఐపీఎస్ ఆలోచనతో వారి ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా మహిళా పోలీసులు ఇక నుంచి వారంలో ఒక రోజు పెట్రో కార్ డ్యూటీస్ నిర్వహిస్తారని తెలిపారు. ప్రతిఒక్కరూ వాహన దారులు వాహన ధ్రువపత్రాలు, వాహన బీమా, రోడ్డు నిబంధనలు కలిగి ఉండాలని తెలిపారు.



మామడలో వాహనాలను తనిఖీ చేస్తున్న మహిళా పోలీసులు

కీలక బాధ్యతల్లో మహిళా పోలీసులు

బాసర, మార్చి, 6 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని జిల్లా పోలీసు అధికారులు మహిళా పోలీసులకు కీలక బాధ్యతలు అప్పగించారు. గురువారం బాసర పోలీస్ స్టేషన్‌లో పనిచేసే మహిళా పోలీసులకు పెట్రో కార్‌లో గస్తీ నిర్వహించడం, ఎమర్జెన్సీ రెస్పాన్స్ వంటి విధులను కేటాయించారు. వాహనాలను తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాహనదారులకు జరిమానాలు విధించారు. అమ్మ వారి ఆలయం వద్ద ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా మహిళా పోలీసులు డ్యూటీ చేశారు. సమర్థ వంతంగా అప్పగించిన బాధ్యతలు నిర్వహించిన మహిళ పోలీసు సిబ్బందికి బాసర ఎస్సై గణేష్ అభినందించారు.



బాసర పోలీసుస్టేషన్ నుంచి తమకు కేటాయించిన విధులకు బయలు దేరుతున్న మహిళా పోలీసులు

నీటి కుంట.. రైతన్నకు లేదిక చింత



రంజిని తండాలో కుంట నిర్మాణ పనులు చేపడుతున్న కూలీలు

కుభీర్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : నీటి వృథాను అరికట్టి భూగర్భ జలాలను పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే ప్రతీ నీటి బొట్టును వృథా చేయకుండా ప్రణాళికలను సిద్ధం చేసి అమలు చేస్తున్నాయి. పంట చేళల్లో పొలాల్లో నీటి వృథాను అరికట్టి వ్యవసాయ క్షేత్రాల్లోనే నీటి కుంటలు నిర్మించుకునేలా రైతులను ప్రోత్సహిస్తున్నాయి. ఇందు కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా నిధులను కేటాయించింది. ఉచితంగా నీటి కుంటలను నిర్మించుకునేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పిస్తుంది. ప్రతీ పంచాయతీలో సుమారు 5 ఫారంఫాండ్‌లు నిర్మించాలని జిల్లా స్థాయి అధికారులు లక్ష్యాన్ని నిర్దేశించారు.

● **నీటి కుంట ఉపయోగాలు..**

వ్యవసాయ సుస్థిరతను ప్రోత్సహిస్తుంది. నీటి ఎద్దడి సమయంలో నీటి కుంటలోని నీటినా సాగుకు వినియోగించుకోవచ్చు పంటచేళల్లో బోరుబావి ప్రక్కనే నీటి కుంట ఏర్పాటు ద్వారా భూగర్భ జలాలను ఒడిసి పట్టొచ్చు.

● కుభీర్ మండలంలో ఈ ఏడాది 90 నీటి కుంటలు మంజూరు కాగా మండలంలోని రంజిని తండా గ్రామంలో నీటి కుంట నిర్మాణం జరుగుతోంది. గత సంవత్సరం మండలంలోని గ్రామాల్లో 210 నీటి కుంటలను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్మించారు.

ప్రతీ జీపీలో నిర్మించడమే లక్ష్యం

● హరిలాల్ ఏపీవో కుభీర్



ఫాంపాండ్ నిర్మాణంలో నీటి వృధ అరికట్టవచ్చు. మండలంలోని రంజిని తండాలో మొదట ఫారంపాండ్ నిర్మాణ పనులను చేపట్టాము. అది చివరి దశకు చేరుకుంది. జిల్లా అధికారుల సూచనల మేరకు ప్రతీ పంచాయతీలో కనీసం 5 ఫాంపాండ్‌లు నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నాము.



వీరబ్రహ్మేంద్రస్వామి పల్లకి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత: ఎమ్మెల్యే

బోథ్, మార్చి6 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని శాసనసభ్యులు జాదవ్ అనిల్ పేర్కొన్నారు. గురువారం బజార్‌హత్నూర్ మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి రాబోవు తరాల గురించి ఏనాడో చెప్పడం జరిగిందన్నారు. ఆయన చెప్పిన కాలజ్ఞానం నిజమవుతుందని పేర్కొన్నారు. నఅంతరం గిర్నూర్‌గ్రామంలో జరిగిన కార్యక్రమంలో శబరిమాత విగ్రహా ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మనిషి దైనందిన జీవితంలో యంత్రంగా మారాడని మానసికప్రశాంతత కోసం ధ్యానంతో పాటు భక్తి మర్గాన్ని ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల శబరిమాత భక్తులు ఆశ్రమ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవడం ప్రశంసనీయం: పీవో

ఉట్నూర్, మార్చి 6(ఆంధ్రజ్యోతి): సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఉత్సవాల్లో ప్రతిభ కనబరిచిన సంత్ సేవాలాల్ జాతీయస్థాయి అవార్డు అందుకున్న గిరిజన నాయకుడు పవార్ మోహన్ నాయక్ ప్రతిభ ప్రశంసనీయమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా అన్నారు. గురువారం ఉట్నూర్ మండలకేంద్రంలోని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి క్యాంపు కార్యాలయంలో మోహన్ నాయక్‌ను ప్రశంసించారు. గత 25 సంవత్సరాలుగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారన్నారు. జిల్లా, రాష్ట్ర , జాతీయ స్థాయి ఎన్నో అవార్డులు పొంది గుర్తింపు తెచ్చుకున్నారని, జిల్లా ఉత్తమ గాయకుడిగా అవార్డులు అందుకున్నారన్నారు. ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన సేవాలాల్ జయంతి కార్యక్రమంలో మోహన్ నాయక్ జాతీయ స్థాయి అవార్డు పొందారన్నారు.



జాతీయ స్థాయి అవార్డు అందుకుంటున్న మోహన్ నాయక్

క్రీడలతో బంగారు భవిష్యత్తు

● గిరిజన సంక్షేమ శాఖ జిల్లా ఇన్‌చార్జీ డీడీ జాదవ్‌వసంత్‌రావు



మాట్లాడుతున్న ఇన్‌చార్జీ డీడీ జాదవ్ వసంత్‌రావు



జెండా ఊపి క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న డీడీ

ఉట్నూర్, మార్చి6 (ఆంధ్రజ్యోతి): గిరిజన ప్రాంతాల విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఇన్‌చార్జీ డీడీ జాదవ్‌వసంత్‌రావు అన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉట్నూర్, జాతర్ల, ఆసిఫాబాద్‌లలోని గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడ పాఠశాలల్లో ప్రవేశం కోసం ఆదిలాబాద్ జిల్లాలోని 54 ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న గిరిజన విద్యార్థుల ఎంపిక పోటీలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉట్నూర్, జాతర్లలో బాలుర కోసం ఐదవ తరగతిలో ప్రవేశాలు కల్పించడానికి ఒక్కో పాఠశాలకు 40 సీట్లు ఉంటాయని అన్నారు. ఆసిఫాబాద్‌లోని బాలికల క్రీడా పాఠశాలలో కూడా 40 సీట్లు ఉంటాయని అన్నారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులను గుర్తించడంతో పాటు వారికి దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతీ విద్యార్థి క్రీడా పాఠశాల నిబంధనల మేరకు ఎత్తు, బరువు, ఫిజికల్ ఫిట్నెస్‌తో పాటు స్టాండింగ్ బ్రాడ్‌జంప్, వర్టికల్‌జంపు, షటిల్‌రన్, 30 మీటర్ల రుగు, 800 మీటర్ల పరుగులలో ప్రావీణ్యం గుర్తిస్తున్నామని అన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులను ఈ నెల 10న ఉమ్మడి జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించి ఐదవ తరగతిలో ప్రవేశం కల్పిస్తామని, అదే విధంగా ఆరవ తరగతిలో మిగిలిన సీట్లకు కొందరికి ప్రవేశం కల్పిస్తామన్నారు. ఉమ్మడి జిల్లాలో ఏర్పాటుచేసిన ఆదర్శ క్రీడా పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలలో కూడా రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడీఓ క్రాంతికుమార్, జిల్లా క్రీడల అధికారి కోరెడ్డి పార్థసారథి, హస్నాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సికారి సాయికిరణ్, హెల్త్ సూపర్‌వైజర్ నామ్‌దేవ్,ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్‌లు జాదవ్‌హేమంత్‌నాయక్, రవీందర్, జైవంతరావు, సంగీత, శివ, సునంద్, కార్తిక్, సాహు తదితరులు పాల్గొన్నారు.

భగీరథ కుళాయిల్లో మురికి నీటి సరఫరా

దిలావర్‌పూర్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): తాగు నీటి అవసరాల కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మిషన్ భగీరథ పథకం అధికారుల నిర్లక్ష్యంతో అభాసు పాలవుతోంది. భగీ రథ పథకం కుళాయిల్లో శుద్ధ జలానికి బదులు మురికి నీరు సరఫరా అ వుతోంది. భగీరథ నీరు తాగేందుకు ప్రజలు ఇష్ట పడటం లేదు. నీరు ము రికి వాసన రావడంతో బట్టలు ఉతికేందుకు కూడా ఉపయోగపడటం లేదని వారు అంటున్నారు. ఒక వైపు మట్టితో కూడిన నీరును సరఫరా చేస్తూ మరోవైపు భగీ రథ నీరు స్వచ్ఛ మైనదంటూ అధికారులు పేర్కొనడం విడ్డూరంగా ఉందని అంటున్నారు. ప్రభుత్వం సదుద్దేశ్యంతో అమలు చేస్తున్న మిషన్ భగీరథ పథకం అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపంతో అభాసు పాలవుతోంది. నీటి సరఫరా నిర్వహణను అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. మురికి నీరు సరఫరా అవుతోందని అధికారు లకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భగీరథ నీరు తాగితే రోగాలు గ్యారంటీ అని చెబుతున్నారు. అధికారులు ఇప్పటికైనా పైప్‌లైన్ లను పరిశీలించి లీకేజీలకు మరమ్మతులు చేసి స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.



మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు

మిషన్ భగీరథ పైప్‌లైన్ గుంతలు పూడ్చివేత



జేసీబీ సహాయంతో గుంతలను పూడ్చి వేయిస్తున్న మాజీ సర్పంచ్ ఒరగంటి పెంటన్న

సిరికొండ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం నుంచి వాయిపేట్ గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డుపై మిషన్ భగీరథ పైపులైను లీకేజీ అయి నీరు వృథాగా పోవడంతో మిషన్ భగీరథ అధికారులకు సమాచారం అందిం చగా ఇటీవల లీకేజీని గుర్తించి బాగుచేశారు. కాగా లీకేజీని సరిచేసిన అధి కారులు ఆ భారీ గుంతల ను పూడ్చడం మరిచి పోయారు. దీంతో వాహన దారులు, ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదే విష యమై పలు మార్లు అధికారులకు సమాచారం అందించిన పట్టించు కోకపోవడంతో బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ ఒరగంటి పెంటన్న స్పందించి జేసీబీ సహాయంతో గుంతలను పూడ్చివేయించారు. కార్య క్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తోకల చిన్న రాజన్న, సంతోష్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 33.4 । కనిష్ఠం 15.2





ప్రయోగాత్మక పోలీసింగ్

- మహిళా కానిస్టేబుళ్లకు సామాజిక బాధ్యతలు
- వినూత్న చర్యలకు శ్రీకారం చుట్టిన ఎస్పీ జానకీ షర్మిల
- పోలీసు అక్క పేరుతో జిల్లా వ్యాప్తంగా కొత్త కార్యక్రమం
- కేజీబీవీలను దత్తత తీసుకోనున్న మహిళా కానిస్టేబుళ్లు
- వారంలో ఒకరోజు పెట్రోకార్ గస్తీ డ్యూటీలు

నిర్మల్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : మొదటి నుంచి పోలీసులు మీ కోసం పేరిట సోషల్ పోలీసింగ్‌ను పకడ్బందీగా కొనసాగిస్తున్న జిల్లా ఎస్పీ జానకీ షర్మిల అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పోలీసు అక్క పేరుతో అమలు చేయతలపెట్టిన ఈ కార్యక్రమంలో మహిళ పోలీసు సిబ్బందికి కీలక బాధ్యతలు అప్పజెప్పడమే కాకుండా వారిని సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత భాగస్వామ్యం చేసేందుకు నిర్ణయించారు. మహిళలు, బాలికలు భద్రత కోసం ఈ కార్యక్రమం పోలీసు అక్క కార్యక్రమాన్ని అమలు చేయబోతున్నారు. జిల్లాలోని 18 మంది మహిళ పోలీసు కానిస్టేబుళ్లకు గతంలో మాదిరిగా కాకుండా ఇక నుంచి వారికి అన్ని రకాల కీలక బాధ్యతలు అప్పగించి వారిని జనంతో మమేకం చేయాలని ఎస్పీ ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు. జిల్లాలోని 18 కస్తూర్బా బాలికల విద్యాలయాలను మహిళ కానిస్టేబుళ్ళు దత్తత తీసుకోబోతున్నారు. వారంలో ఒకరోజు తాము దత్తత తీసుకున్న కేజీబీవీల్లో ఈ కానిస్టేబుళ్లు గడపనున్నారు. విద్యార్థులకు మానసిక ధైర్యాన్ని నూరిపోయడమే కాకుండా వారిలో ఆత్మన్యూనత భావాన్ని తొలగించి వారి ఆసక్తులు, అభిరుచులకు అనుగుణంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. విద్యార్థులతోనే కలిసి అక్కడే భోజనంతో పాటు కానిస్టేబుళ్లు రాత్రి బస కూడా చేయనున్నారు. దీంతో పాటు వారికి సైబర్ క్రైం, బ్యాడ్‌టచ్, గుడ్‌టచ్‌తో పాటు ఇతర భద్రత చర్యలపై కూడా అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసేందు కోసం ఎస్పీ జానకీషర్మిల 18 మంది మహిళ కానిస్టేబుళ్లతో జూమ్ మీటింగ్ నిర్వహించి అవగాహన కల్పించారు. దీంతో పాటు వారంలో ఒక రోజు మెన్ పీసీతో కలిసి పెట్రోకార్, గస్తీ డ్యూటీ, ఎమర్జెన్సీ రెస్పాన్స్ డ్యూటీలను అప్పగించనున్నారు. ముఖ్యంగా విద్యార్థినులు, మహిళలు గత కొంతకాలం నుంచి సైబర్‌క్రైంతో పాటు ఇతర వ్యవహారాల్లో బాధితులుగా మారుతుండడాన్ని ఎస్పీ సీరియస్‌గా తీసుకుంటున్నారు. ముఖ్యంగా బాలికలు, మహిళలు తమ సమస్యలను ధైర్యంగా పోలీసులకు చెప్పుకునే అవకాశం కల్పించేందుకు ఈ పోలీసు అక్క కార్యక్రమాన్ని ఎస్పీ ప్రత్యేకంగా అమలు చేయబోతున్నారు. మహిళలు, విద్యార్థులకు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎలా అధిగమించాలన్న అంశంపైనే పోలీసులు ఎక్కువగా ఫోకస్ పెడుతున్నారు. మహిళలు మనోధైర్యం కోల్పోకుండా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంటున్నారు.

కేజీబీవీల దత్తత

ఒక్కో మహిళ కానిస్టేబుల్ ఒక కేజీబీవీని దత్తత తీసుకోనున్నారు. ఇలా తాము దత్తత తీసుకున్న కేజీబీవీల్లో నెలలో ఒక రోజు వీరు అక్కడే గడపాల్సి ఉంటుంది. బాలికల భద్రతతో పాటు ఇతర అంశాలపై వారికి మహిళా కానిస్టేబుళ్లు సూచనలు అందించనున్నారు. విద్యార్థుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించి మనోవేదనలు లేకుండా చేయనున్నారు. ప్రధానంగా విద్యార్థులతో ఓపెన్ ఫోరం పేరిట పరస్పర చర్చాగోష్టిని నిర్వహించనున్నారు. దీని కారణంగా విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న అకడమిక్ సమస్యలతో పాటు శారీరక, మానసిక సమస్యలను ఇతర అన్ని రకాల సమస్యలను పోలీసు అక్కకు చెప్పుకునే అవకాశం ఏర్పడుతుంది. దీంతో దత్తత తీసుకున్న పోలీసు అక్క విద్యార్థులకు మనోధైర్యం కల్పించి వారికి భరోసా పెంపొందించనున్నారు.

డాక్యుమెంటేషన్ రిపోర్టింగ్..

మహిళా కానిస్టేబుళ్లు తాము దత్తత తీసుకున్న కేజీబీవీల్లో చేపట్టే చర్యలపై ఎప్పటికప్పుడు డాక్యుమెంటేషన్ చేసి జిల్లా ఎస్పీకి రిపోర్టు చేయనున్నారు. ఈ డాక్యుమెంటేషన్ రిపోర్టును పరిశీలిస్తూ ఎస్పీ ఎప్పటికప్పుడు సంబంధిత మహిళ కానిస్టేబుళ్ళకు సూచనలు, సలహాలతో పాటు దిశా నిర్దేశం చేయనున్నారు. విద్యార్థుల ఆహారపు అలవాట్లు వారి ఇతర సమస్యలను కూడా పోలీసులు తెలుసుకోనున్నారు. ముఖ్యంగా డాక్యుమేంటేషన్ రిపోర్టును పోలీసులు, కేజీబీవీల వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేసి మరింత అవగాహన పెంపొందించనున్నారు. దీంతో పాటు ఫాలోఆప్ చర్యలు, ఇష్యూ ఎస్కలేషన్ లాంటి అంశాలపై కూడా డాక్యుమెంట్ రూపంలో నివేదికలు తయారు చేసి ఉన్నతాధికారులకు అందించాలని సూచిస్తున్నారు.

ఎస్‌హెచ్‌ఓలకు బాధ్యతలు

కాగా మహిళ కానిస్టేబుళ్లు దత్తత తీసుకున్న కేజీబీవీల్లో సంబంధిత పోలీసుస్టేషన్ హౌజ్ ఆఫీసర్‌లు సైతం హాజరుకానున్నారు. విద్యార్థులతో పాటు హాస్టర్ ఇన్‌చార్జీలతో నిర్వహించే ఇంటరాక్షన్ ప్రోగ్రాం ఎస్‌హెచ్‌ఓలు పాల్గొనే విధంగా ఈ పోలీసు అక్క కార్యక్రమాన్ని రూపొందించారు. పాఠశాల విద్యార్థులు, సంబంధిత అధికారులతో మహిళా కానిస్టేబుళ్ల సత్సంబంధాన్ని ఏర్పర్చుకొని నిరంతరంగా ఈ కార్యక్రమం అమలయ్యే విధంగా చూడనున్నారు. విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తిని పెంపొందించడం సరియైన ఆహారపు అలవాట్లు చేయించడంతో పాటు మానసికంగా వారిని దృఢంగా చేయాలన్నదే జిల్లా ఎస్పీ లక్ష్యంగా పెట్టుకుంటున్నారు. మొత్తానికి జిల్లా ఎస్పీ జానకీ షర్మిల ఇప్పటి వరకు చేపట్టిన పలు సామాజిక కార్యక్రమాలన్ని విజయవంతం కాగా ప్రస్తుతం పోలీసు అక్క పేరిట చేపడుతున్న కొత్త కార్యాచరణ కూడా బాలికలు, మహిళలకు రెట్టింపు ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు.

నిర్మల్ పోలీసు శాఖ పనితీరు అభినందనీయం : డీజీపీ

నిర్మల్ అర్బన్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసుశాఖ చేపట్టిన కార్యక్రమాలు ఉత్సాహాన్ని నింపుతున్నాయని రాష్ట్ర డీజీపీ జితేందర్ గురువారం ట్వీట్ చేస్తూ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకీషర్మిలను, పోలీసులను అభినందించారు. జిల్లా అంతటా తెలంగాణ మహిళా పోలీసులు పెట్రోకార్ గస్తీ, పాయింట్ బుక్ చెకింగ్, డయల్ 100, ఎంవో అఫెండర్స్ వంటి వాటిని అటెండ్ చేస్తూ ప్రజల్లోనూ, సమాజంలో ధైర్యాన్ని నింపారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు.

హైబిజ్ అవార్డుకు ఎంపికైన ఎస్‌హెచ్‌జీ సభ్యురాలు


పుష్పలత

సోన్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : మార్చి 8న మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతిఏటా ప్రదానం చేసే 'షీ ఇన్స్‌పైర్ ఆవర ఎడిషన్ అవార్డుల్లో భాగంగా జిల్లా సోన్ మండలం పాక్‌పట్ల గ్రామానికి చెందిన శ్రీ వినాయక మహిళా స్వయం సంఘ సభ్యురాలు సంగెం పుష్పలతకు పాడి ఉత్పత్తులు, చీరలు, మహిళా ఉత్పత్తులను తయారు చేసినందుకు గాను ఉత్తమ మహిళా వ్యాపారవేత్తగా హైబిజ్ అవార్డు లభించింది. ఈ నెల 8న మహిళా దినోత్సవం సందర్భంగా హైదరా బాద్‌లో డీఆర్‌డీవో విజయలక్ష్మితో కలిసి ఆమె రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నారు.

స్కానింగ్ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి


తనిఖీ చేస్తున్న వైద్యాధికారి రాజేందర్

నిర్మల్ కల్చరల్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు అన్ని నిబంధనలు పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజేందర్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్కానింగ్ కేంద్రాలు బృందంతో కలిసి తనిఖీ చేశారు. పీసీ అండ్ పీఎన్‌డీటీ చట్టం 1994 ప్రకారం అన్ని నియమ నిబంధనలు పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలుంటాయని రాజేందర్ తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసే ఆసుపత్రులపై చట్టపర చర్యలుంటాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తనిఖీలు చేస్తామన్నారు. డాక్టర్ సౌమ్య, డిప్యూటీ విస్తరణ అధికారి బీ.రవీందర్ పాల్గొన్నారు.

ముగిసిన ఆర్టీసీ పవర్ ప్రోగ్రాం


మోటివేషన్ తరగతులు వింటున్న ఆర్టీసీ ఉద్యోగులు

నిర్మల్ రూరల్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశానుసారం గత 15 రోజులుగా కొనసాగిన పవర్ ప్రోగ్రాం బుధవారంతో ముగిసినట్లు డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ... ఈ ట్రైనింగ్ క్లాస్‌ల ద్వారా ఉద్యోగులు ప్రతిరోజు ప్రతిజ్ఞ చేయించడం, మోటివేషన్ గేమ్స్ ఆడించటడం, అధికారులు, ఉద్యోగులు కలిసి భోజనాలు చేయడం జరిగిందని తెలిపారు. ఉద్యోగుల్లో నైపుణ్యాన్ని సృజనాత్మకతను పెంచుకోవడానికి ఈ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశమని, ప్రయాణికుల పట్ల మర్యాదగా ఉండడం, ప్రతి పని నాది అని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్, అసిస్టెంట్ ఇంజనీర్ ఎం. నవీన్ కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత


పట్టుకున్న ఇసుక ట్రాక్టర్‌లతో ముథోల్ సీఐ, ఎస్సైలు

ముథోల్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన ముథోల్‌లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు గురువారం ముథోల్ సీఐ మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. సంబంధిత ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముథోల్ ఎస్సై సంజీవ్ ఉన్నారు.

ఎద్దుల చోరీ

తానూర్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని హిప్నెల్లి తండాకు చెందిన రైతు తాన్‌సింగ్ యొక్క మూడు ఎడ్లు బుధవారం రాత్రి చోరీకి గుయినట్లు ఏఎస్సై బాను ప్రసాద్ తెలిపారు. వివరాల ప్రకారం... బుధవారం ఎడ్లను మేపి హిప్నెల్లి రోడ్డు సమీపంలోని పెట్రోల్ బంక్ సమీపంలో గల తన వ్యవసాయ పొలంలో ఎడ్లను కట్టివేసి ఇంటికి అన్నం తినేందుకు వెళ్లాడు. తిరిగి వ్యవసాయ పొలానికి రావడంతో ఎడ్లు కనిపించలేదు. గురువారం ఉదయం నుండి ఎడ్ల జాడ కోసం తిరిగిన ఆచూకి కనిపించలేదు. దీంతో పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఆశాజనకంగా జొన్న సాగు


జొన్న సాగు చేస్తున్న దృశ్యం

కుభీర్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : యాసంగిలో సాగు చేసిన జొన్న పంట ఆశాజనకంగా ఉంది. గత ఏడాది జొన్నలకు మంచి డిమాండ్ ఏర్పడింది. క్వింటాలుకు రూ. 5000 చొప్పున అమ్ముడు పోయాయి. దీంతో మండలంలోని చాలా మంది రైతులు ఈ పంట సాగుకు మొగ్గు చూపారు. ఏపుగా పెరిగి కంకి దశలో ఉంది. మరో 15-20 రోజుల్లో మొదలు కానున్నాయి. వాతావరణం అనుకూలించడంతో ఎకరానికి ఐదు నుండి ఆరు క్వింటాళ్ల దిగుబడి వస్తుందని రైతులు ఆశిస్తున్నారు. మండలంలో మొత్తం మూడు వేల ఎకరాల నుండి 3500 ఎకరాల్లో రైతులు జొన్న పంటను సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు.

పరీక్షలకు నలుగురు గైర్హాజరు

దిలావర్‌పూర్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్‌లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు నలుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. గురువారం చీఫ్ సూపరింటెండెంట్ పి. ఆనందం, డిపార్ట్‌మెంట్ అధికారి డి. నరహరి తెలిపారు.

పది పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- కలెక్టర్ అభిలాష అభినవ్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిలాష అభినవ్


సమావేశానికి హాజరైన అధికారులు

నిర్మల్ అర్బన్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : పదవతరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో పదవ తగరతి పరీక్షలపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పదవ తరగతి పరీక్షల్లో జిల్లాలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలోనే జిల్లా మొదటిస్థానంలో నిలుస్తూ వచ్చామని, ఈ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. నిరంతరం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ, విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. పరీక్షల కోసం సన్నద్ధానికి ప్రత్యేకంగా సమయసారిణి రూపొందించాలన్నారు. విద్యార్థులను మానసికంగా దృఢంగా చేసి పరీక్షలపై భయాన్ని తొలగించాలని తెలిపారు. పాఠాలను సులభంగా గుర్తుంచుకునే విధంగా మెళకువలు నేర్పించాలన్నారు. సబ్జెక్టుల వారీగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులచే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున వంద శాతం విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, తరచూ పాఠశాలకు హాజరు కాని విద్యార్థులను గుర్తించి ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులతో మాట్లాడి తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులు, అధికారులు అంకిత భావంతో పని చేసి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతానికి సంబంధించిన వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. మార్కులను సులువుగా సాధించేందుకు అవకాశం ఉన్న గ్రాఫ్, టేబుల్స్ పటాలు, తదితర విషయాల్లో విద్యార్థులకు మెళకువలను నేర్పించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈవో పి. రామారావు, ఎంఈవోలు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రశ్నాపత్రం లీకైనట్లు వస్తున్న అసత్యపు వార్తలు నమ్మొద్దు

కడెం మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రం లీక్ అయ్యిందంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న అసత్యపు వార్తలను నమ్మవద్దని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఈ మేరకు గురువారం రాత్రి ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కడెం జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రశ్నాపత్రం లీక్ అయ్యిందంటూ పలు సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం అవాస్తవమన్నారు. ఇటువంటి అవాస్తవ సమాచారాన్ని వ్యాప్తి చేసిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

బిడ్డా.. మా వాళ్లు ఎలా ఉన్నారు ?

- మలేషియా నుంచి తిరిగి వచ్చిన జాన్సన్ నాయక్‌ను కలిసిన బాధిత కుటుంబాలు
- బరువెక్కిన హృదయాలతో తమ వారి బాగోగులపై ఆరా
- తమ వారి గురించి అడిగి తెలుసుకుని కన్నీటి పర్యంతం
- వారిని ఎలాగైనా స్వదేశానికి తెప్పించాలని ఆవేదన
- మలేషియాలో న్యాయవాదిని ఏర్పాటు చేశానని ఆందోళన చెందవద్దని బాధిత కుటుంబాలకు హామీ


తన కొడుకు గురించి ఆరా తీస్తూ రోదిస్తున్న రాజవ్వను ఓదారుస్తున్న జాన్సన్ నాయక్

ఖానాపూర్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : నిత్యం రాజకీయ నాయకుల రాకపోకలతో బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ రాజకీయాలకు అడ్డాగా నిలిచే ఖానాపూర్‌లోని జాన్సన్ నాయక్ క్యాంపు కార్యాలయం బరువెక్కిన హృదయాలకు... కన్నీటి పర్యంతాలకు వేదికగా కనిపించింది. మలేషియా దేవంలో పర్యటించి అక్కడ జైల్లో మగ్గుతున్న ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం, దస్తురాబాద్ మండలాలకు చెందిన బాధితులను ములాఖత్ అయ్యి వచ్చిన బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ గురువారం ఉదయం ఖానాపూర్ చేరుకున్నారు. జాన్సన్ నాయక్ ఖానాపూర్ చేరుకున్న విషయం తెలుసుకున్న మలేషియా జైల్లో మగ్గుతున్న బాధితుల కుటుంబాలు జాన్సన్ నివాసానికి చేరుకున్నారు. అప్పటి వరకు రాజకీయ ముచ్చట్లతో నాయకుల రాకపోకలతో రాజకీయ వాతావరణం నెలకొన్న జాన్సన్ నాయక్ క్యాంపు కార్యాలయంలో ఒక్కసారిగా నిశ్శబ్దం అలుముకుంది. బిడ్డా మా వాళ్లు ఎలా ఉన్నారంటూ మలేషియా జైల్లో ఉన్న దస్తురాబాద్ మండలం మున్యాల్ గ్రామానికి చెందిన యమనూరి రవీందర్ తల్లి రాజవ్వ రోధించిన తీరుతో ఒక్కసారిగా అదరి హృదయాలు బరువెక్కాయి. రవీందర్ తల్లి రాజవ్వతో పాటు లింగాపూర్ గ్రామానికి చెందిన గురజాల రాజేశ్వర్ భార్య రమ, తలారి భాస్కర్ భార్య భాగ్యలక్ష్మి, గురజాల శంకర్ భార్య పద్మ, గుండా శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, రాచకొండ నరేష్ కుటుంబ సభ్యులు ఒక్కసారిగా రోదిస్తూ తమ వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. దీంతో వారిని ఓదార్చిన జాన్సన్ నాయక్ మలేషియాలోని మలాక జైల్లో ముగ్గురు ఎఫ్ మోసా జైల్లో మరో ముగ్గురు ఉన్నట్లు వెల్లడించారు. వారంతా క్షేమంగా ఉన్నారని ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదని వారిని ఓదార్చారు. వారి విడుదల కోసం తాను స్వయంగా సొంత డబ్బులతో మలేషియాలో న్యాయవాదిని ఏర్పాటు చేశానన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ సహాయంతో అక్కడి అధికారులతో మాట్లాడానన్నారు. ఒక నెల రోజుల సమయంలో వారిని విడుదల చేయించి స్వదేశానికి తీసుకువచ్చేందుకు తన శాయశక్తులా ప్రయత్నిస్తున్నట్లు జాన్సన్ నాయక్ తెలిపారు. తమ వారంతా అక్టోబరు 23వ తేదీన అరెస్ట్ అయ్యారని అప్పటి నుండి అక్కడి జైల్లోనే మగ్గుతున్నారని వారిని ఎలాగైనా విడిపించాలని బాధిత కటుంబ సభ్యులు జాన్సన్‌ను వేడుకున్నారు. ఎవరు ఆందోళన చెందవద్దని, అవసరమైతే మరోసారి తాను మలేషియా వెళ్లి వారి విడుదలకు కావలసిన ఏర్పాట్లను చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఆపత్కాలంలో తమను ఏ అధికారి పట్టించుకోకుండా తమకు అండగా నిలిచిన జాన్సన్ నాయక్‌కు కృతజ్ఞతలు చెబుతున్నట్లు బాధిత కుటుంబాలు తెలిపాయి. తమ వారిని ఇంటికి క్షేమంగా తీసుకువస్తే జాన్సన్ చేసిన మేలు ఎన్నటికీ మరచిపోమని కన్నీటి పర్యంతమయ్యారు.

అమ్మవారి ఆలయానికి భక్తుల విరాళం

- అన్నదాన సత్రంలో బాయిలర్ మెషిన్‌ల ఏర్పాటు
- రూ. 2.50 లక్షల ఆర్థిక సాయం



విరాళం అందించిన దాతలకు దేవస్థానం తరపున సన్మాన దృశ్యం

బాసర, మార్చి, 6 (ఆంధ్రజ్యోతి) : బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి దేవస్థానంలో గురువారం హైదరాబాద్‌కు చెందిన వంగూరి గౌతమ్ కుసుమ రూ.2.50 లక్షల విరాళం అందించారు. దేవస్థాన నిత్యాన్నదాన సత్రంలో భక్తుల భోజనాలకు ఉపయోగించే బాయిలర్స్ ఏర్పాటుకు వినియోగించేందుకు దేవస్థానం నిర్ణయించారు. ఈ మొత్తాన్ని పనులు చేపట్టే ఎస్ఎస్ ఫ్యాబ్రికేషన్ హైద రాబాద్ సంస్థకు దాతలు చెల్లించారు. పది రోజుల్లో అన్నదాన సత్రంలో బాయిలర్స్ ఏర్పాటు పూర్తి అవుతుందని తెలిపారు. విరాళం అందించిన దాతలకు దేవస్థానం తరపున ఆశీర్వచనాలు అందించారు.

'మీటర్లు తిరుగకుండా చేస్తామనే వారి మాటలు నమ్మవద్దు'

నిర్మల్ కల్చరల్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో విద్యుత్ మీటర్లు తిరుగకుండా చేస్తామని చెప్పి ఇళ్లకు వచ్చే వారి మాటలు నమ్మి మోసపోవద్దని విజిలెన్స్ సీఐ ప్రభాకర్ ఒక ప్రకటనలో వినియోగదారులకు సూచించారు. డబ్బులు తీసుకొని కొందరు అలాంటి చర్యలకు పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అలాంటి వ్యక్తులు మీ ఇళ్లకు వచ్చినట్లయితే సమీప పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. మోసాలకు పాల్పడే వారిపై చట్టపర చర్యలుంటాయని తెలిపారు.

నకిలీ సర్టిఫికెట్లతో లబ్ధిపొందుతున్న వారిపై ఫిర్యాదు

నిర్మల్ రూరల్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : నకిలీ వికలాంగుల సర్టిఫికెట్స్‌తో పెన్షన్లు పొందుతున్న వారు, ఉద్యోగాలు చేస్తున్న వారిని తొలగించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చినట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్‌కుమార్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ... దస్తురాబాద్ మండలంలోని రిటైర్డ్ ఉపాధ్యాయుడు సుంచు వెంకన్న వికలాంగుల నకిలీ సర్టిఫికెట్ లు సృష్టించి పెన్షన్లు ఇప్పించాడని, జిల్లాలో దాదాపు 25 మందికి పైగా నకిలీ వికలాంగుల సర్టిఫికెట్స్‌తో ఉద్యోగాలు చేస్తున్నారని, వెంటనే వీటిపై చర్యలు తీసుకోవాలని కోరారు.